



# భీమిలి డైట్

## సమాచార ప్రవంతి

సంపుటి 1 ఆగష్టు 2022 సంచిక 1




**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**



**DIET, Bheemunipatnam staff with Dr. B. Prathap Reddy Director, SCERT AP.**



**Thanks to Smt. M. Jyothikumari garu RJDSE, Smt. L. Chandrakala DEO of Vizag**



# 'నాడు-నేడు' తో విద్యారంగం కొత్త పుంతలు

జూలై 3 న డైట్ భీమునిపట్నం లో కోటిరూపాయల ఖర్చుతో తలపెట్టిన నాడు-నేడు పనులకు స్థానిక భీమిలి శాసనసభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సృజనాత్మకతతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారని, పాఠశాలలను ఉన్నత స్థితికి తీసుకు వెళుతున్నారని, డైట్‌లో కూడా సకల సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి నేడు అంకురార్పణ చేసామని అన్నారు. జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ భీమునిపట్నం నియోజకవర్గంలో అమలవుతున్న నాడు-నేడు పనుల పురోగతిని వివరించారు. డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు కోటి రూపాయల నిధులతో జరపబోయే అభివృద్ధి పనుల ప్రణాళికను  వివరించారు. కార్యరకమంలో 3వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి అప్పలకొండ, భీమిలిమండల తాసీల్దార్,  సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ శ్రీనివాస్, ఎక్జిక్యుటివ్ ఇంజనీర్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు తదితరులుపాల్గొన్నారు



నాడు-నేడు పనుల సంఖుస్థాపన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు గారు




ఆహ్వానం



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు గారు



సభకు హాజరైన ప్రజానీకం




ఛాత్రోపాధ్యాయులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు



సభలో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు గారు

## గైడెన్సు అండ్ కౌన్సిలింగ్ డిప్లమాకోర్సుకు డైట్ అధ్యాపకుడు

రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేష్రన్ మైసూర్ వారు నిర్వహిస్తున్న గైడన్సు అండ్ కౌన్సిలింగ్ డిప్లమా కోర్సుకు డైట్ అధ్యాపకుడు  శ్రీ షెక్ అల్లా ఉద్దీన్ ఎంపికయ్యారు. ఈ కోర్సు ఒక సంవత్సరంలో మూడు దశలలో ఆన్‌లైన్ ద్వారా శిక్షణ జరుగుతుంది.  ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ లలో ఎంపిక అనంతరం రూ. 30000/- ఫీజుతో కోర్సులోజాయిన్ కావలసి ఉంటుంది. శ్రీ షెక్ అల్లా ఉద్దీన్ ప్రతిభను గుర్తించి కోర్సు ఫీజు రూ. 6000/- లకే ప్రవేశం పొందడం అభినందనీయం. ప్రస్తుతం ఆయన కోర్సులో కొనసగుతున్నారు.



# అందరికీ న్యాయం అందాలన్నదే లక్ష్యం కావాలి

జూలై 23 న భీమిలి డైట్‌లో మండల న్యాయ సేవా సంస్థ, భీమిలి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిధి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ అనేకమంది తమ సమస్యలను న్యాయస్థానం వరకూ తేవడంలేదని. న్యాయం అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. న్యాయం జరగదన్న అపోహను విడనాడాలని, ఎవరు తప్పుచేసినా తగినశిక్ష తప్పదని అన్నారు. దిశ,పోక్సో చట్టాలపై అవగాహన కలిగించారు. భీమిలి సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ నేరం, శిక్ష, మానవ హక్కులు మొదలగు అంశాలపై అవగాహన కలిగిణవారు. అడ్వకేట్ శ్రీ సురేష్ రెడ్డి, అధ్యాపకులు జి.జి. యస్. నాగేశ్వరరావు, జి.రవి. జె. మాధవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్కిల్ ఇనస్పెక్టర్ లక్మణ మూర్తి గారు



విద్యార్థులకు కోర్టు ప్రొసీడింగ్స్, అవసరమైన చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మెజెస్ట్రేట్ నాగేశ్వర రావు గారు

## జాయింటు కలెక్టరు డైట్ సందర్శన

జూన్ 20 న విశాఖపట్నం జిల్లా జాయింటు కలెక్టరు కె.ఎస్. విశ్వనాధన్ జిల్లా విద్యా శిక్షణా సంస్థ నందలి నాడు నేడు పనుల పరిశీలనకై సంస్థను ఆకశ్మికంగా సందర్శించారు. నాడు-నేడు పథకంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సమీక్షించారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆయన ఛాత్రోపాధ్యాయయలతో మాట్లాడారు. ఆర్డీవో, జిల్లా విద్యా శాఖాధికారిణి ఎల్. చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసి శ్రీ శ్రీనివాస్, మండల తాసీల్దార్, సచివాలయ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.


మాట్లాడుతున్న జాయింటు కలెక్టరు శ్రీ కె.ఎస్.విశ్వనాధన్ గారు.





## టీచ్ టూల్ పై రాష్ట్ర స్థాయి శిక్షణకు డైట్ బృందం



జూన్ 29 నుండి జూలై 9 వరకు విజయవాడ హెటల్ ఆలంకార్ ఇన్‌లో రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోదనా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో రూపొందించిన 'టీచ్ టూల్' పాఠశాల తరగతి బోధనా పరిశీలనపై పది రోజుల మాష్టర్ ట్రైనర్స్ కు పది రోజుల శిక్షణా కార్యక్రమం జరిగింది. భీమునిపట్నం డైట్ నుండి మాష్టర్ ట్రైనర్స్ గా అధ్యాపకులు శ్రీయుతులు గౌరీశంకర రావు, గొట్టేటి రవి, సారిపల్లి త్రినాధ రావు, సి.ఏ.సోమయాజులు, పి.హరిణి పాల్గొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు నిర్వహించే బోధనను రెండు సెగ్మెంట్లలో 9 ఎలిమెంట్లవారీగా 28 ప్రవర్తనలను పరిశీలించవలసి ఉంటుందని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సిఆర్పిలు మొదలగు పరిశిలనాధికారులు టీచ్ టూల్ పై శిక్షణ పొంది పాఠశాల స్థాయిలో తరగతుల బోధనను పరిశీలించవలసి ఉంటుందని ఎస్సియార్టీ డైరెక్టర్ శ్రీ బి. ప్రతాప రెడ్డి తెలిపారు. విశాఖపట్నం జిల్లా నుండి సిఆర్పీలు జి.వి. శివ దయాల్, బి. కరుణరాణి, ఆర్. బాబ్జి, జి. చిరంజీవి కూడా శిక్షణలో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న విశాఖ డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి




మాట్లాడుతున్న విశాఖ డైట్ అధ్యాపకుడు ఎస్. త్రినాధరావు




శిక్షణ లో పాల్గొన్న ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాష్టర్ ట్రైనీస్

## ఫౌండేషన్ పాఠశాలలకు అకడమిక్ సహకారం అందించేందుకు ప్రణాళిక తయారీపై సదస్సు లో అధ్యాపకురాలు మాధవి

నుండి 16 వరకు రాష విద్యా శిక్షణ పరిశోధనా సంస్థ, అమరావతిలో నూతన విద్యావిధానంలోని ఫౌండేషన్ పాఠశాలలలో బోధనా సహకారం, మౌళిక సదుపాయాలు, పిల్లల మూల్యాంకనం మొదలగు అంశాలు లో ఉపాధ్యాయులకు సహకారం అందించుటకు తగు ప్రణాళకలు రూపొందించడంకోసం రెండురోజుల కార్యశాల జరిగింది. ఇందులో భీమునిపట్నం డైట్ నుండి శ్రీమతి జె. మాధవి పాల్గొన్నారు. అంగన్‌వాడీ, 1 మరియు 2 తరగతుల విద్యార్థులకు బోధనలో అందించవలసిన అకడమిక్ సహకారంలో అంశాలపై ఆమె తన అభిప్రాయాలు తెలియపరిచారు.










## ప్రకృతి పరిరక్షణ మన బాధ్యత




ప్రకృతి పరిరక్షణ పై మాట్లాడుతున్న అధ్యాపకుడు

జూలై 28 ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని భీమునిపట్నం కస్తుర్బా బాలికా విద్యాలయంలో ఆసక్తికరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా డైట్ అధ్యాపకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుఉ గ్రహీత గొట్టేటి రవి పాల్గొన్నారు. జీవరాశులన్నింటినీ ప్రకృతి వనరులే కాపాడుతున్నాయని, కానీ మానవుడు తన ప్రవర్తన ద్వారా ప్రకృతి వినాశనానికి పూనుకోవడం వలన అపారనష్టం జరుగుతుందని, భవిష్య తరాలకు తగిన వనరులతో భూగోళాన్ని అందించవలసిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. విద్యార్థులు పర్యావరణ అవగాహన ప్లకార్డులు ప్రదర్శించారు. 'రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్' పద్దతులను అవగాహన చేసుకోవాలనినినాదాలు చేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.




## బేస్‌లైన్ టెస్టు ను పరిశీలించిన జిల్లా విద్యా శిక్షణ సంస్థ అధ్యాపకులు

జూలై 26 న జరిగిన రాష్ట్ర స్థాయి విద్యార్థుల బేస్‌లైన్ టెస్టు నిర్వహణను భీమునిపట్నం డైట్ అధఅ్యపకులు గొట్టేటి రవి, జె.మాధవి, సి.ఏ.సోమయాజులు, పి.హరిణి, యమ్. మహాలక్ష్మి వివిధ పాఠశాలలో పరిశీలించారు. విద్యార్థుల స్థాయిని అంచనా వేయుటకు జరిగిన పరీక్ష నిర్వహణలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.









## టీచ్ టూల్ లెవిల్-3 శిక్షణ కోసం ప్రీ ఓరియంటేషన్

ప్రధానోపాధ్యాయులకు, సీఆర్పీలకు జిల్లా స్థాయి లెవెల్-3 'టీచ్ టూల్' శిక్షణ నిర్వహించుట కొరకు మాస్టర్ ట్రైనర్స్ కు జూలై 27 నుండి 29 వరకు భీమిలి కె.జి.బీ.వి. పాఠశాలలో మూడురోజుల ప్రీ-ఓరియంటేషన్ కార్యక్రమం లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ సంస్థ ప్రతినిధి గోపి అధ్వర్యంలో జరిగింది. భీమిలి డైట్ నుండి శ్రీయుతులు గౌరీశంకరరావు, గొట్టేటి రవి, సారిపల్లి త్రినాధరావు, సి.ఏ. సోమయాజులు, పి. హరిణి పాల్గొన్నారు. 9 రోజులపాటు నిర్వహించే శిక్షణలో సెషన్ వారీగా చేయవలసిన బోధన, గ్రూప్ వర్కు, ప్రాక్టికల్స్ మొదలగు అంశాలపై అవగాహన కలిగించడమైనది. విశాఖ జిల్లా అకడమిక్ మానటరింగ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో పాడేరు, అనకాపల్లి, నర్సీపట్నం, విశాఖపట్నంలలో నాలుగు కేంద్రాలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సీఆర్పీలకుశిక్షణ ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సహాయ అకడమిక్ మానటరింగ్ అధికారిణి లక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లి, సిఆర్పీలు పాల్గొన్నారు.





## పాఠశాల ఆకస్మిక తనిఖీ

జూలై 30 ఉదయం భీమునిపట్నం మండలం మంగమారి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డైట్ ప్రిన్సిపాల్ శ్రీ యు.మానిక్యనాయ్డు ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల నిర్వహించిన బేస్‌లైన్ టెస్టు ఫలితాలను పరిశీలించారు.ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. విద్యార్థులతో ముందు రోజు జరిగిన పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి పరీక్షించారు.



## గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిరోధ చట్టంపై అవగాహన

జూలై 26 న విశాఖపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ నందు జిల్లా ఆరోగ్య వైద్య శాఖ ఆధ్వర్యంలో 'గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం' పై అవగాహన కార్యక్రమం జరిగింది. డా. సమత మాట్లాడుతూ ఇటివంటి పరీక్షలు ప్రభుత్వం నిషేధించిందని, ఈ పరీక్షలు చేయించే ల్యాబులుపై దృష్టిపెట్టాలని, వారిపై పిర్యాదు చేసే విధానంను తెలిపారు. గర్భిణులు తరచు చేయించుకోవలసి పరీక్షలు అర్హులైన వైద్యుల పర్యవేక్షణలోనే చేయించాలని అన్నారు. భీమునిపట్నం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. రవికుమార్ మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిరోధక చట్టం లో అంశాలను వివరించారు. గర్భస్థ శిశు ఆరోగ్య స్థితిని తెలుసుకోవటానికి మాత్రమే సోనోగ్రఫీ వంటి పరీక్షలు నిర్వహించడానికి అనుమతి ఉందని, దీనిని దుర్వినియోగం చేస్తే తగిన శిక్షకు గురి అవుతారని హెల్త్ ఎడ్యుకేటర్ బేగమ్ అన్నారు. 30 మంది మహిళా ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీమతి బేగమ్



చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు తీరును పరిశీలిస్తున్న డీఈఓ చంద్రకళ గారు



## మినీ కవిత

ఆపకు నీ ప్రయాణం - దేనికి భయపడి
ఈ రాతిరి మాసిన వెలుగు - రేపటికి నీకై
రగులుతూ ఎదురవుతుంది
సాగే సెలయేరు దారి తప్పకుండా - నీకు బాట వేస్తుంది
కొండగాలి నువు కృంగకుండా - భుజం తడుతుంది
విశ్వమంతా తలుపు తెరచి నిను ఆహ్వానిస్తోంది

...ఎన్. శిరీష, ప్రథమ సం. విద్యార్థిని

## పాఠశాల పరిశీలనలు

జోన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి యమ్. జ్యోతి కుమారి జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి ఎల్ చంద్రకళ గార్లతో పాటుగా డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, జి.జి.యస్. నాగేశ్వర్రావులు పాఠశాలల సందర్శన చేసి విద్యార్థుల సామర్యాలు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు.



గంగవరంలో పేరెంట్సుకు జూనియర్ కళాశాల ప్రవేశాలపై అవగాహన కల్పిస్తున్న ఆర్జేడీ జ్యోతి కుమారి గారు



బోధనా సరళిపై ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ, అధ్యాపకుడు నాగేశ్వరరావు

# డైట్‌లో నాడు-నేడు 2022 పనుల పురోగతి దృశ్యమాలిక























# పూర్తయిన ద్వితీయ సంవత్సర ఛాత్రోపాధ్యాయుల ఫైనల్ టీచింగ్ ప్రాక్టీస్

జూలై 2 నుండి 20 వరకు భీమునిపట్నం మండలోలోని వివిధ పాఠశాలలో డైట్ ఛాత్రోపాధ్యాయులు తమ టీచింగ్ ప్రాక్టీసును నిర్వహించారు. ప్రాధమిక, ప్రాదమికోన్నత విభాగాలలో ఇక్కొరు 20 పాఠాలు ఆయా పాఠశాలల తరగతుల విద్యార్థులకు బోధించారు. పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు డైట్ అధ్యాపకులు వీరి బోధనను పరిశీలించారు.



## ప్రధమ సంవత్సర ఛాత్రోపాధ్యాయుల ఇనిస్టిట్యూషనల్ అబ్జర్వేషన్ ప్రోగ్రాం (IOP)

జూలై 22 నుండి 26 వరకు భీమునిపట్నం మండలోలోని వివిధ పాఠశాలలో డైట్ ఛాత్రోపాధ్యాయులు తమ పాఠశాల పరిశీలన కోసం సందర్శించారు. పాఠశాల మౌళిక వనరులు, మానవ వనరులు, రికార్డులు, జగనన్న గోరుముద్ద, వివిధ పథకాలు ఆమలు మొదలగు అంశాలు పరిశీలించి రికార్డులలో నమోదు చేసారు.





### రెండవ సంవత్సర ఛాత్రోపాధాయయులకు మధ్యంతర పరీక్షలు

నాల్గవ సెమిస్టర్ విద్యార్థులకు మిడ్ ఎక్జామ్స్ జూలై 22 నుండి 26 వరకు జరిగాయి. వెనువెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రిజిస్టర్‌లలో నమోదు చేయడమైనది.











Utilization of Digital Classrooms



Work Education Activities



ICT Practical classes



Jagananna Gorumudda

Azadi Ka Amrit Mahotsav

## Govt. D.I.E.T., Bheemunipatnam, Visakhapatnam district.

### District level Mono Action Competition

ఆజాదీకా అమృత మహోత్సవ్ లో బాగంగా డైట్, భీమునిపట్నం నిర్వహించు ఏకపాత్రాభినయం పోటీలో పాఠశాల వారీగా పాల్గొనండి. మీకు నచ్చిన

### భారత స్వాతంత్ర్య సమరయోధుడు/యోధురాలు
### INDIAN FREEDOM FIGHTER

ఏకపాత్రాభినయం ఇంగ్లీష్ లేక తెలుగులో వీడియో రికార్డుచేసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి ఆ లింక్‌ను గూగుల్ ఫారమ్ దరఖాస్తులో నింపవలెను.



**బహుమతులు:**

1. పాత్రధారి విద్యార్థి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు
2. వీడియో గ్రాఫర్ విద్యార్థి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు
3. స్క్రిప్టు రైటింగ్ ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు

Actor should be in full makeup with relevent background.
Video should be in 5 minutes duration only.
Video should be in single take video, no editings entitiled.
Don't send video diectly.
first upload in Youtube and send the link through google form.
Last date for Entries: 10.08.2022

Principal,
Govt. DIET, Bheemunipatnam.